నేడు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు సెలవు

జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు, అంగన్‌వాడీ సెంటర్లకు సోమవారం సెలవు ప్రకటిస్తూ జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాలు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వర్షాలు కురుస్తున్నాయని, జిల్లా ప్రజానీకం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సెలవు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ముంచిన ముసురు..

ఆకివీడు : జాతీయ రహదారి పక్కన వర్షపు నీటిలో పెట్రోల్ బంకు

ఏలూరు జిల్లాలో వర్షం, వరద బీభత్సం రెండో రోజు ఆదివారం కూడా కొనసాగింది. శనివారం ఓ పక్క వర్షం, మరో పక్క నూజివీడులోని పెద్ద చెరువుకు గండి పడడంతో నూజివీడు పరిసర ప్రాంతాలు వరద తాకిడికి గురైన సంగతి తెలిసిందే. వరద నీటిలో చిక్కుకున్న పలువురిని జిల్లా ఎస్‌పి ప్రతాప్ శివ కిషోర్ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో శనివారం రాత్రి సురక్షితంగా రక్షించాయి. ఆదివారం తెల్లవారు జామున 2 గంటల ప్రాంతంలో రామిలేరు వాగు ఉప్పొంగడంతో అటు న్యూజివీడు, పెదపాడు మండల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. రామిలేరు వరద తాకిడికి పెదపాడు మండలం అప్పన్నవీడు గ్రామంతోపాటు పలు ప్రాంతాలు నీట మునిగాయి. దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ అర్ధరాత్రి వేళ అక్కడకు చేరుకుని ప్రజలను అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతాలకు తరలేలా చేశారు. అదే సమయంలో బొమ్ములూరు, కలపర్రు మధ్య 16 నంబరు జాయతీ రహదారిపై రామిలేరు వరద నాలుగు అడుగుల మేర ప్రవహించడంతో అధికారులు అప్రమత్తమై వాహనాల రాకపోకలను నిలిపివేశారు. దీంతో అటు కృష్ణాజిల్లా హనుమాన్ జంక్షన్ నుంచి విజయవాడ వైపు ఇటు ఏలూరు జిల్లా కలపర్రు టోల్ గేటు నుంచి దెందులూరు మండలం సత్యనారాయణ పురం వరకూ భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనాల్లోని వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వరద ఉధృతి రెండు అడుగులకు తగ్గాక ఆదివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అనుమతించారు. జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి వరద ప్రాంతాలను పరిశీలించారు.

పల్లపు ప్రాంతాలు జలమయం

ప్రజాశక్తి - మొగల్తూరు

గత రెండు రోజులుగా కురిసిన అధిక వర్షాల ప్రభావంతో వరిచేలు నీట మునిగాయి. మండలంలోని మొగల్తూరు, శేరేపాలెం, రామన్నపాలెం తదితర గ్రామాల్లో సుమారు వెయ్యి ఎకరాల్లోపైబడి అన్నదాతలు వరినాట్లు వేశారు. అధిక వర్షాల ప్రభావంతో వరిచేలల్లో నీరు బయటకెళ్లే మార్గం లేదు. దీంతో వరి నాట్లు ముంపు బారిన పడ్డాయి. గతంలో సంభవించిన ముంపుతో నాట్లు దెబ్బతిన్నాయి. రైతులు మరో సారి నాట్లు వేశారు. ముంపు ప్రభావంతో మరలా వరినట్లు దెబ్బతినే పరిస్థితి నెలకొన్నాయని అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గ్రామాల్లో పలు రహదారులు దెబ్బతిన్నాయి. రహదారిపై ఏర్పడిన గుంతల్లో నీరు నిలిచిపోయి మడుగులను తలపిస్తున్నాయి. మొగల్తూరు - వెంప, వారతిప్ప- వెంప, మొగల్తూరు- సేరేపాలెం తదితర రహదారులపై నీరు నిలిచి ఉండడంతో ప్రజలు వాహన సాధకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.

నరసాపురం : మండలంలోని మల్లవరంలంక గ్రామంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు విద్యుత్ స్తంభం నేలకొరిగింది. స్థానికులు సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించిన లేదని సిపిఎం మల్లవరంలంక గ్రామ కార్యదర్శి కవురు శ్రీను విమర్శించారు. ఆయన చివరకు టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేశారు. దాంతో ఆదివారం సాయంత్రం విద్యుత్ శాఖ అధికారులు పనులు చేపట్టారు.

పెనుమంట్ర : ఎడతెరిపి లేని వర్షానికి మండలంలోని పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇటీవల రెండోసారి వేసిన నాట్లు వేసిన పొలాలు నీట మునిగాయి. రహదారుల పరిస్థితి మరీ దారుణంగా తయారైంది. దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

కాళ్ల : అల్పపీడన ద్రోణి కారణంగా శనివారం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలో పలు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఆకివీడు, ఉండి మండలాల నుంచి, ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరద నీటితో మండలంలోని పలు పంట కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పంట కాలువ గట్లు బలహీనంగా ఉన్నా ఇరిగేషన్ అధికారులు పట్టించుకోని పరిస్థితి నెలకొంది. వర్షానికి వరి నాట్లు నీట మునిగాయి. కాళ్లలో కె.లంకఛానల్ గట్లు బలహీనంగా ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాళ్లలోని గ్రామంలోని పంటచేల్లోని నీరు రుద్రయ్య కోడు మురుగుకాలువలోకి వెళ్లాలి. పంట, మురుగు కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కె.లంక ఛానల్, అన్నయ్యకోడు పంట కాలువలకు గండి పడే అవకాశం ఉంది. కాలువ మరింత ఉధృతి పెరిగితే గండి పడితే సుమారు 1,000 ఎకరాల్లో వరిచేలు ముంపునకు గురయ్యే అవకాసం ఉందని కాళ్ల, జువ్వలపాలెం గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు.

ఆకివీడు : నీటమునిగిన తాళ్లకోడు కాలనీ

నీట మునిగిన తాళ్లకోడు కాలనీ..

ఆకివీడు : మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పంట చేలు, పల్లపు ప్రాంతాలు మొత్తం జలమయమయ్యాయి. ఇటీవల ఉడుపులు పూర్తయిన వరి చేల్లో నీరు నిలిచిపోయింది. పల్లపుప్రాంతాలు సైతం నీటి గుంటలుగా మారిపోయాయి. జాతీయ రహదారిపై నీరు నిలిచిపోయింది. తాళ్లకోడు కాలనీ జలమయమైంది. దీంతో కాలనీవాసులు బయటకొచ్చే మార్గం లేదు.

కంట్రోల్ రూమ్‌ను పరిశీలించిన అనంతరం అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగరాణి

వర్షాలను సమర్థవంతంగా ఎదుర్కోవాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

భారీ వర్షాల కారణంగా ఎదురయ్యే ఇబ్బందులను అధికారులు సమర్థవంతంగా ఎదుర్కోవాలని జిల్లా కలెక్టర్ నాగరాణి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ ఆదివారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాల వల ఎదురయ్యే ఇబ్బందులను తక్షణం పరిష్కరించేందుకు కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్ విధులకు మూడు షిఫ్ట్‌ల్లో సిబ్బందిని నియమించి 24 గంటలు వర్షాల పరిస్థితులను సమీక్షించామని తెలిపారు. తణుకు మండలం దువ్వ గ్రామంలో యానాదులు నివాస ప్రాంతానికి వర్షపు నీరు చేరుకుందన్న సమాచారంతో వారికి ఎస్‌టి కమ్యూనిటీ హాల్లో పునరావాస కేంద్రాన్ని ఏర్పాటు చేసి తరలించామని, అల్పాహారం, భోజనం వసతి, సౌకర్యాలను ఏర్పాటు చేశామని తెలిపారు. అనంతరం జాయింట్ కలెక్టర్, డిఆర్‌ఒ, అగ్రికల్చర్ అధికారితో జిల్లా కలెక్టర్ అధిక వర్షాల పరిస్థితులపై కలెక్టర్ సమీక్షించారు. పంట పొలాల్లో నీరు నిలిచిన కారణంగా రైతు నష్టపోకుండా ఉండేలా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్‌ఒ జె.ఉదయ భాస్కరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు, కోఆర్డినేషన్ సెక్షన్ ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఎం.సన్యాసిరావు ఉన్నారు.

పాలకొల్లు : పోడూరులో నీట మునిగిన పొలాలను పరిశీలిస్తున్న మంత్రి

ముంపు ప్రాంతాల్లో మంత్రి పర్యటన..

ప్రజాశక్తి - పాలకొల్లు

భారీ వర్షాలు, వరద పరిస్థితిపై సిఎం చంద్రబాబు గంట, గంటకూ సమీక్షిస్తూ ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇస్తున్నారని జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. ఆదివారం మంత్రి వర్షాలకు ముంపునకు గురైన పోడూరు మండలం పెనుమదం పొలాలను పరిశీలించి మీడియాతో మాట్లాడారు. నదీ పరివాహక, లోతట్టు, లంక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించినట్లు మంత్రి చెప్పారు. క్షేత్రస్థాయిలో డ్యాంలు, జలాశయాలు, కాలువల షట్టర్లు, గేట్లు వంటి పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీ దిగువకు 10 లక్షల క్యూసెక్కుల వరద నీరు వెళ్లే పరిస్థితులు ఉన్నందున లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరామని చెప్పారు. నెలలు నిండిన గర్భిణులు, పేషెంట్లను దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో చేర్చాలని ఆదేశాలిచ్చామని తెలిపారు. గోదావరి ఏటిగట్టు పటిష్టతకు ఇసుక బస్తాలను, సర్వే బాదులను, వెదురు తడికలు, అవసరమైన సామగ్రిని సిద్ధం చేయాలని ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. ప్రజలు ఎంతో అవసరమైతేనే గాని బయటకు రావొద్దన్నారు.

నరసాపురం : నేలకొరిగిన విద్యుత్ స్తంభం

ఆధునిక సాంకేతిక పద్ధతులు రైతులకందాలి : మంత్రి నిమ్మల

ప్రజాశక్తి - పాలకొల్లు

ఆధునిక సాంకేతిక వ్యవసాయ పద్ధతులు, సమగ్ర ఎరువుల యజమాన్యం, సమగ్ర పురుగుల యాజమాన్యం పద్ధతులు తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం అందించేలా 'పొలం పిలుస్తోంది రా' కార్యక్రమాలలో రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని మంత్రి నిమ్మల రామానాయుడు కోరారు. పాలకొల్లులోని మంత్రి కార్యాలయంలో ఈనెల 3వ తేదీ మంగళవారం నుంచి ప్రారంభమయ్యే పొలం పిలుస్తోంది రా కార్యక్రమ వివరాలను వ్యవసాయ అధికారులు మంత్రిని కలిసి వివరించారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ రైతులకు ఉన్న సందేహాలు నివృత్తి చేయాలని, సలహాలు, సూచనలు అందించాలన్నారు. ప్రతి మంగళ, బుధవారం ఉదయం, సాయంత్రం వారానికి 4 గ్రామాలు, మొత్తం మండలంలోని అన్ని గ్రామాలు కవర్ అయ్యేలా టూర్ ప్రోగ్రామ్ రూపొందించాలని వ్యవసాయ అనుబంధ శాఖలను మంత్రి రామానాయుడు ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా మంచి ఫలితాలు రాబట్టాలని, తూతూమంత్రంగా జరిపితే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అవకాశం బట్టి ఈ కార్యక్రమాలకు హాజరవుతానని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు ఇ.అనిల్‌కుమారి, ఎ.పార్వతి, మండల వ్యవసాయ శాఖ అధికారులు కె.రాజశేఖర్, సత్యనారాయణ, దేవి పాల్గొన్నారు.

3 నుంచి 'పొలం పిలుస్తోంది రా'

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల

పెన్షన్ భిక్ష కాదు ఉద్యోగుల హక్కు

ఒపిఎస్ సాధనే లక్ష్యంగా ప్రణాళిక

కలెక్టరేట్ వద్ద ఎస్‌టియు ఆధ్వర్యంలో నిరసన

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న ఎస్‌టియు నాయకులు

ప్రజాశక్తి - భీమవరం

ఒపిఎస్ సాధించడమే ఎస్‌టియు లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి, పాప్టో ఛైర్మన్ సాయి వర్మ స్పష్టం చేశారు. పెన్షన్ అనేది బిక్ష కాదని, ఉద్యోగుల హక్కు అని పాలకులు గుర్తించాలన్నారు. సిపిఎస్ వ్యతిరేక దినాన్ని పరిష్కరించుకుని జిల్లా కలెక్టరేట్ వద్ద ఆదివారం ఎస్‌టియు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సాయి వర్మ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ ఒకటవ తేదీ ఉద్యోగ ఉపాధ్యాయులకు నిరాశను మిగిల్చిన రోజన్నారు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించుకున్నామన్న సంతోషం లేకుండా ప్రతి ఉద్యోగి జీర్ణించుకోలేని రోజని గుర్తు చేశారు. ఎస్‌టియు ఆది నుంచి సిపిఎస్‌ను వ్యతిరేకించటమే కాకుండా ఒపిఎస్ సాధనే లక్ష్యంగా ఎన్నో కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతుందన్నారు. ఒపిఎస్ సాధించేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రామచంద్రరావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జనార్ధన్ మాట్లాడుతూ సిపిఎస్‌కి ప్రతామ్నాయం ఒపిఎస్ మాత్రమేనని, వేరే ఏమి కాదని స్పష్టం చేశారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి ప్రసాద్, వేదాల ఉదయకుమార్, కరక సత్యనారాయణ మాట్లాడుతూ ఇప్పటికైనా పాలకులు ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఒపిఎస్ ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు సీనియర్ నాయకులు బ్రహ్మానందం, తిరుపతి రావు, జిల్లా కార్యకర్తలు కొడమంచిలి శ్రీనివాస్, సిహెచ్.మోహన్ బాబు, సురేష్, టి.వెంకటేశ్వరరావు, చుండూరి ప్రసాద్, గణేష్, పాపారావు, వివిధ మండలాల అధ్యక్ష, ప్రదాన కార్యదర్శులు పాల్గొన్నారు.

శ్రీనివాసుకు పితృవియోగం

ప్రజాశక్తి - ఆకివీడు

స్థానిక ఆదర్శ లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు, సామాజిక సేవకుడు, ప్రముఖ వ్యాపారవేత్త మోటుపల్లి శ్రీనివాస్‌కు పితృవియోగం కలిగింది. ఆయన తండ్రి మోటిపల్లి రత్తయ్య(76) ఆదివారం సాయంత్రం మృతి చెందారు. ఇటీవల గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న ఆయన కొబ్బరికాయల రత్తయ్యగా ప్రసిద్ధి. ఆయనకు నలుగురు కుమారులు, కుమార్తె, భార్య ఉన్నారు. పెద్ద కుమారుడు శ్రీనివాసు తండ్రికి వారసత్వంగా కొబ్బరికాయల వ్యాపారం ఎగుమతులు, ఐస్ ఫ్యాక్టరీ ప్యాకింగ్‌ల వ్యాపారాలు సాగిస్తున్నారు. రత్తయ్య మృతి పట్ల పలువురు స్థానిక ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు.



రత్తయ్య(ఫైల్‌ఫోటో)

ఎస్‌సి బాలుర హాస్టల్ తనిఖీ

ప్రజాశక్తి - కాళ్ల

కాళ్లలోని ప్రభుత్వ సాంఘీక సంక్షేమ వసతి గృహాన్ని కాళ్ల ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఇ.నాగార్జున ఆదివారం తనిఖీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహించారు. వసతి గృహాన్ని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలు, తాగునీరు, భోజనం మొదలైన వాటిని తనిఖీ చేశారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి వార్డెన్ శ్రీకాంత్ వివరించారు. ఈ నివేదికను కలెక్టర్‌కు పంపించనున్నట్లు ఇన్‌ఛార్జి తహశీల్దార్ ఇ. నాగార్జున తెలిపారు.

వసతిగృహాన్ని పరిశీలిస్తున్న ఇన్‌ఛార్జి తహశీల్దార్

ఏ రోగానికి వైద్యం చేస్తున్నారు

వైద్యులను ప్రశ్నించిన కలెక్టర్

ఆకివీడు : ఏ రోగానికి వైద్యం చేస్తున్నారు, ఇప్పటివరకు రోగం నిర్ధారించలేదా.. ఇలాగేనా వైద్యం చేసే విధానం అంటూ వైద్య అధికారులు, సిబ్బందిపై జిల్లా కలెక్టర్ నాగరాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం మండలంలోని వారి ప్రాంతాలలో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన జరిపారు. ముందుగా దుంపగడప విషజ్వరాల ప్రాంతాలను, వైద్య శిబిరాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ వైద్యులను ఆమె జ్వరాలు, రోగాల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఏ రోగానికి వైద్యం చేస్తున్నారు అని ఆమె అడిగినప్పుడు వైద్యులు కొంతసేపు తడబడ్డారు. కొంచెం కంగారుపడి ఆ తరువాత చికెన్ గునియాకు వైద్యం చేస్తున్నామని చెప్పారు. అలా అని ఎలా నిర్ధారించారని ఆమె ప్రశ్నించారు. అయితే జ్వరం తర్వాత ఒళ్లు నొప్పులు, మచ్చలు వంటివి చికెన్ గునియా లక్షణాలని, అందువల్ల ఆ రకంగా వైద్యం చేస్తున్నామన్నారు. అయితే రక్త పరీక్షలు నిర్వహించరా అని ఆమె ప్రశ్నించారు. ఎంత కాలమైనా రక్తపరీక్షలు నిర్వహించకపోవడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే గ్రామాల్లో జ్వరంతో ఉన్నవారు, అవసరమైన వారికి రక్తపరీక్షలు నిర్వహించాలని ఆమె ఆదేశించారు. అనంతరం స్థానిక ఎంఆర్‌ఒ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కొత్తపల్లి, బండారు

'ఉచిత వైద్యశిబిరాలు పేదల పాలిట వరం'

నరసాపురం: ఉచిత వైద్యశిబిరాలు పేదల పాలిట వరమని మాజీమంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎంఎల్‌ఎ బండారు మాధవనాయుడు, జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి చిన్నా, పొత్తూరి రామరాజు, మేకల సతీష్, డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావులు అన్నారు. జనసేన అధినేత కొణిదెల పవన్‌కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆదివారం నరసాపురం జనసేన కార్యాలయంలో ఎంఎల్‌ఎ బొమ్మిడి నాయకర్ ఆధ్వర్యంలో భీమవరం హస్పటల్‌కు చెందిన కార్డియాలజిస్ట్ మద్దాల రాజనాగ మహేష్, నరసాపురం పావని స్కానింగ్ సెంటర్ అండ్ లాబ్స్ వారు ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరాలను సుబ్బారాయుడు, మాధవనాయుడు, రామరాజు, చిన్నా, సతీష్, చినమిల్లి సత్యనారాయణరావులు ప్రారంభించి మాట్లాడారు. ఉచిత వైద్యశిబిరాలు మారుమూల ప్రాంత ప్రజలకు వరమని అన్నారు. కార్యక్రమంలో జక్కం బాబ్జి, బొమ్మిడి సునిల్, డాక్టర్ మాధంశెట్టి కోటేశ్వరరావు, వలవల నాని, సంకు భాస్కర్, మునుకోటి వెంకటేశ్వరరావు ఉన్నారు.

నేడు 'మీ కోసం' రద్దు

జిల్లా కలెక్టర్ నాగరాణి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలో కురుస్తున్న వర్షాలను దృష్టిలో ఉంచుకుని సోమవారం జరగాల్సిన మీ కోసం – ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. డివిజన్, మండల కేంద్రాల్లో కూడా మీకోసం కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

మా ఇళ్లను తొలగించొద్దు..

ప్రజాశక్తి - ఆకివీడు

స్థానిక అయిభీమవరం రోడ్డులో పిడబ్ల్యూడి స్థలాల్లో ఉన్న ఇళ్లను తొలగించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం విరమించుకోవాలని బాధితులు కోరారు. ఆదివారం ఉదయం బాధితుల సమావేశం పట్టణ పౌరుల సంక్షేమ సంఘం కన్వీనర్ బివి.వర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కె.తవిటి నాయుడు మాట్లాడుతూ గత 35 సంవత్సరాలుగా ఇంటి స్థలం లేని పేదలు కాలువ గట్టున నివసిస్తున్నారని తెలిపారు. సుమారు 70కిపైగా ఇళ్లు ఉన్నాయని, వందకుపైగా కుటుంబాలు నివసిస్తున్నాయని అన్నారు. అన్ని గృహాలకు ఇంటి పన్నులు కట్టించుకుంటున్నారని, విద్యుత్ మీటర్లు కూడా ఉన్నాయన్నారు. ఇటీవల నగర పంచాయతీ అయిన తరువాత మంచినీటి కుళాయిల కోసం రుసుములు కూడా మున్సిపాలిటీకి చెల్లించారన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి తమ ఇళ్లను అభివృద్ధి చేసుకున్నారన్నారు. ఇప్పుడు ఒక్కసారిగా ఇల్లు తొలగిస్తామని ప్రతిపాదనలను చేయడం వారిని తీవ్ర భయభ్రాంతులకు గురిచేసాయని అన్నారు. తక్షణమే ఇల్లు తొలగింపు ఆలోచనను విరమించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు పెంకి అప్పారావు, బి.రాంబాబు, ఎస్.సూరిబాబు మాట్లాడగా బాధితులు కె.ప్రసాద్, బి.ఏసు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ గోల్డ్ మెడల్ విజేతకు సత్కారం

మోక్షితను సత్కరిస్తున్న పూర్వపు విద్యార్థులు

ప్రజాశక్తి - వీరవాసరం

జాతీయ స్థాయిలో పతకం సాధించడమే తన ముందున్న ప్రథమ లక్ష్యమని ఇటీవల అంతరజిల్లా స్థాయి ఈత పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన కోరశిఖ మోక్షిత తన అభిలాషను తెలిపింది. మోక్షిత తండ్రి వీర్రాజు పదవ తరగతి 1986-87 బ్యాచ్‌కు చెందిన పూర్వపు మిత్రులంతా మోక్షితను ఆదివారం అభినందించారు. తమ మిత్రుడు కుమార్తె అంచలంచలుగా ఈత పోటీలలో రాణిస్తూ పతకాలు సాధించడంతో ఆమెను ప్రోత్సహించడంలో భాగంగా ఆమెను మొమెంటో, శాలువాతో స్వగృహంలో సత్కరించారు. మోక్షిత ప్రస్తుతం ఇంజనీరింగ్‌లో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. పూర్వపు విద్యార్థులు యేలూరి భానుకుమారి, చల్లాయమ్మ, దుర్గ, గుండా మంగతాయారు, ముద్రగళ శ్రీనివాస్, ఆర్‌కె.నాయుడు, మట్టా నళినీమోహన్‌లు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

ప్రజాశక్తి - తణుకు రూరల్

భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాడి సాధించుకున్న సంక్షేమ బోర్డును తక్షణం పునరుద్ధరించాలని వేల్పూరు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు బళ్ల చిన వీరభద్ర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు అనుబంధ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం వాటాల నాగేశ్వరరావు అధ్యక్షతన స్థానిక పార్వతి దేవి ఆలయ ప్రాంగణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న శ్రమజీవులైన కార్మికుల సంక్షేమం, అభివృద్ధి కోసం వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు ప్రభుత్వం సహకరించాలన్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారుతున్న పాలన విధానంలో ఎటువంటి మార్పు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్ర మల్లికార్జునరావు, వీరవల్లి వెంకన్న, ముదిగొండ రాముడు, కరేళ్ల అర్జున్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ అభిమానించే వ్యక్తి పవన్

ఎంఎల్ఎ అంజిబాబు

భీమవరం టౌన్: పవన్ కళ్యాణ్ అంటే ప్రతిఒక్కరూ అభిమానించే వ్యక్తి అని, పవన్ కళ్యాణ్ రాజకీయాల్లో 'పవర్ స్టార్' అని ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను చిన అమిరంలో నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేసి రక్తదాన శిబిరాన్ని ఎంఎల్ఎ అంజిబాబు ప్రారంభించి మాట్లాడారు. జనసేన జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు చెనమల్ల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఆచంట: ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఐదు రోజుల వేడుకల్లో భాగంగా ఆదివారం నాలుగవ రోజు జనసేన ఉమ్మడి పగో జిల్లా ప్రోగ్రామ్ కమిటీ సభ్యులు తోట సురేంద్ర సౌజన్యంతో పర్యావరణ-పరిరక్షణలో భాగంగా వల్లూరులో మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఉమ్మడి పగో జిల్లా సెక్రటరీ చిట్టూరి శ్రీనివాస్, జనసేన గ్రామ అధ్యక్షులు కడిమి ఉమా మహేశ్వరస్వామి పాల్గొన్నారు.

నరసాపురం: పవన్ కళ్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆదివారం మండలంలోని చిట్టవరం, గొంది, పాత నవరసపురం, కొత్తనవసరపురం గ్రామంలో స్థానిక జనసేన ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొక్కలు నాటి, రక్తదానం చేశారు. ముఖ్యఅతిథిగా బొమ్మిడి సునీత నాయకర్ విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

గణపవరం : రక్తదానం చేయటం వల్ల మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఒకరోజు ముందుగానే ఆదివారం గణపవరం, వల్లూరు, మొయ్యేరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాలని ఆయన ప్రారంభించారు. టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తికే వన్నె

గణపవరం : సమాజంలో ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చింది కరుమొజ్జు రాంబాబు అని ఉంగుటూరు ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు అన్నారు. నిడమర్రు రెండవ విద్యాశాఖాధికారిగా పనిచేసిన రాంబాబు ఉద్యోగవిరమణ సందర్భంగా గణపవరం కెవిపి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన ఆత్మీయత సన్మాన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాంబాబు దంపతులను పూలమాల వేసి దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు.

ప్రజల మన్ననలు పొందాలి

ఎంపిడిఒ పి.పద్మజ

పెనుమంట్ర : అధికారులు విధి నిర్వహణలో ప్రజల మన్ననలు అందేలా పనిచేయాలని, అప్పుడే ఉద్యోగవిరమణ చేసినా వారు చేసిన పనుల ద్వారా గుర్తుండిపోతారని స్థానిక ఎంపిడిఒ పి.పద్మజ అన్నారు. శనివారం రాత్రి స్థానిక పంచాయతీ రాజ్ శాఖలోని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఇన్‌ఛార్జి ఎఇ సత్తి నాగిరెడ్డి ఉద్యోగవిరమణ సభకు ఆమె అధ్యక్షత వహించారు. స్థానిక జడ్‌పిటిసి కర్రి గౌరీ సుభాషిణి, ఓడూరు, ఆలమూరు, సోమరాజు ఇల్లింద్రపర్రు గ్రామాల సర్పంచులు, ఎంఇఒ 2 ఉంగరాల నాగేశ్వరరావు పాల్గొన్నారు

నిత్యావసర ధరలను అదుపు చేయండి

ఉండి: రోజురోజుకు ఆకాశాన్నంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పేద, మధ్యతరగతి ప్రజానీకం జీవనం కడు దుర్భరంగా మారుతుందని, తక్షణమే పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలని సిపిఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు డిమాండ్ చేశారు. ఈమేరకు ఉండి సెంటర్లో ధర్నా నిర్వహించారు. సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కలిశెట్టి వెంకట్రావు, జిల్లా కార్యవర్గసభ్యులు ఎం.సీతారాం ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు

పెనుమంట్ర : ఈనెల 2వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు మార్టేరు సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద అడబాల శ్రీను సౌజన్యంతో కేక్ కటింగ్, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్టు స్థానిక జనసేన నాయకులు తెలిపారు.

మృతుని కుటుంబానికి రూ.25 వేలు సాయం

ఈ మధ్యనే అకాల మరణం చెందిన డ్రైవర్ నెల్లి వెంకటేశ్వరరావు కుటుంబానికి రూ.25 వేలను అడబాల శ్రీను ఆర్థిక సహాయం చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ముఖ్య అతిథిగా మాజీ మంత్రి, ఆచంట ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ తనయుడు, పితాని వెంకట్ పాల్గొంటారని అన్నారు.

వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి

పెనుమంట్ర : అధిక వర్షాలకు వివిధ దశలలో ఉన్న వరిపంట ముంపుకు గురవుతుందని, ఈ సమయంలో సరైన వరిపంట యాజమాన్యం ద్వారా కాపాడుకోవాలని మండలంలోని మార్టేరు ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ పరిశోధనా కేంద్రం వరి ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.గిరిజారాణి అన్నారు. ఆదివారం ఈమేరకు అధిక వర్షాలకు పాడైన చేలను ఎలా కాపాడుకోవాలో వివరించారు. జులై నెలలో అధిక వర్షాల వల్ల ఏలూరు, పశ్చిమగోదావరి, కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలో నారుమడులు, ఊడ్చిన పొలాలు మునుగుట వల్ల రైతులు ఆగష్టు నెలలో నారుమడులు పోయటం జరిగిందన్నారు. ఈ వర్షాల వల్ల ఎండాకు తెగులు, మాగూడు తెగులు, ఆకుముడత తెగులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు.

ముఠా కార్మికుల నూతన వేతన ఒప్పందం

ఆకివీడు : స్థానిక ఎరువుల దుకాణాలు, ఆక్వా ఫీడ్స్, బియ్యం షాపుల యజమానులకు, ముఠా కార్మికులకు మధ్య నూతన వేతన ఒప్పందం జరిగిందని ముఠా కార్మిక యూనియన్ జిల్లా కార్యదర్శి(సిఐటియు) జి.వాసుదేవరావు తెలిపారు. వేతన ఒప్పందం అనంతరం కార్మికులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పది రూపాయలుగా ఉన్న ఈ వేతనం 10 శాతం పెంచడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ అసంఘటిత కార్మికులుగా ఉన్న బజారు ముఠా కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. పని భద్రత కల్పించి జాబ్ కార్డులు విడుదల చేయాలని కోరారు.

టిడిపి సంబరాలు

ఆకివీడు : మండలంలోని కొల్లేటి తీరమైన కలింగగూడెం గ్రామంలో ఆదివారం టిడిపి కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఆ పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ సంబరాలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద టిడిపి జిందాబాద్, చంద్రబాబు నాయుడు వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

ఉండి: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30వ సంవత్సరంలోకి అడుగు పెట్టడంతో మండలంలోని వెలివర్రు గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

పాత పింఛన్ విధానం అమలు చేయాలి

భీమవరం టౌన్ : రాష్ట్ర ఉపాధ్యాయులు ఉద్యోగులకు సిపిఎస్, జిపిఎస్ వద్దని, పాత పింఛన్ పథకాన్ని అమలు చేయాలని ఎపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జి.ప్రకాశం డిమాండ్ చేశారు. ఆదివారం ఎపిటిఎఫ్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఉద్యోగులకు సిపిఎస్, జిపిఎస్, ఇటీవల కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని అనుకుంటున్న యుపిఎస్ వ్యతిరేకిస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఎపిటిఎఫ్ మండల అధ్యక్షుడు ఐ.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.పీటర్, జిల్లా కార్యదర్శి జి.ప్రసన్న కుమార్ పాల్గొన్నారు.

పిహెచ్‌సి తనిఖీ

నరసాపురం: మండలంలోని తూర్పుతాళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్ఒ డి.మహేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్యం పొందుతున్న బాలింత ఆరోగ్య పరిస్థితి, ఆమెకు అందుతున్న వైద్య సేవలు కోసం అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఫీవర్ కేసులు, వ్యాక్సిన్ స్టాక్‌లపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం: 33కెవి పరిధిలోని మరమ్మతుల నిమిత్తం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు తాడేపల్లిగూడెం హౌసింగ్ బోర్డు సబ్‌స్టేషన్, కొండయ్య చెరువు సబ్‌స్టేషన్, పాతూరు సబ్‌స్టేషన్ పరిధిలోగల అన్ని ప్రాంతాలకు, రూరల్ మండలంలో కుంచనపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ నిలుపుదల చేయబడునని ఎపిఇపిడిసిఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు.

మావుళ్లమ్మ జాతర నిర్వహణ అభినందనీయం

భీమవరం టౌన్ : శ్రీమావుళ్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలను వాడవాడలా నిర్వహించడం అభినందనీయమని, ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మవారి జాతర వేడుకలు చేయడం సంతోషకరమని ఎంఎల్ఎ పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) అన్నారు. కోదండ రామాలయం వద్ద రెస్ట్‌హౌస్ రోడ్డు యాదవ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీమావుళ్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ఎంఎల్ఎ అంజిబాబు ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో యాదవ సంఘం మాజీ అధ్యక్షులు కొంద్రు శ్రీనివాస్, గండమాని శివరామ్ పాల్గొన్నారు.

5న ఉచిత వైద్యశిబిరం

తాడేపల్లిగూడెం: మానవత స్వచ్ఛంద సంస్థ, తాడేపల్లిగూడెం భవననిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఏలూరు ఆశ్రమం ఆసుపత్రి వారిచే ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తాపి, వడ్రంగి, సెంట్రింగ్, రాడ్ బెండింగ్, వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు దువ్వ శ్రీనివాస్ తెలిపారు. 5వ తేదీన జరిగే ఉచిత మెగా వైద్య శిబిరమునకు సంబంధించిన కరపత్రములను శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు ఆదివారం విడుదల చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ పడాల శ్రీనివాసు, ఏరియా కమిటీ ప్రధాన కార్యదర్శి అత్తిలి బాబి పాల్గొన్నారు.

4న ఉచిత వైద్య శిబిరం

నరసాపురం: నరసాపురం పట్టణంలోని అశ్విని ఆసుపత్రిలో సెప్టెంబర్ 4వ తేదీన ఉచిత రొమ్ము కేన్సర్, గర్భాశయ ముఖద్వారా కేన్సర్ నిర్ధారణ వైద్య పరీక్షా శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్, జిల్లా గైనకాలజిస్ట్ సంఘం అధ్యక్షురాలు డాక్టర్ మాదంశెట్టి పద్మావతి చెప్పారు. గ్రంధి విజయలక్ష్మి సత్యనారాయణ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గత 14 ఏళ్లుగా తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఉచితంగా మహిళల కోసం కేన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. దానిలో భాగంగా ఈ ఏడాది కూడా మెగా శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 120/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

దొంగ రామకృష్ణ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: దొంగ రామకృష్ణ, S/o. నరసింహారావు, డోర్ నెం. 3-65, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: మారిశెట్టి వీరాస్వామి, S/o. అంజమూర్తి, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 168/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

రేలంగి పద్మావతి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: రేలంగి పద్మావతి, W/o. నరసింహామూర్తి, డోర్ నెం. 2-38, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, అడవిపాలెం, కొంతేరుశివారు, యలమంచిలిమండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 304/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

మిద్దె భాగ్యలక్ష్మి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: మిద్దె భాగ్యలక్ష్మి W/o. మోహనరావు, డోర్ నెం. 2-175, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల హిమబిందు, D/o. ప్రసాద్, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 306/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

బొర్రా శ్రీలక్ష్మి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: బొర్రా శ్రీలక్ష్మి, W/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 2-85, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల రాము, S/o. మోహనరావు, డోర్ నెం. 4-139, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 170/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

పట్టిసపు గంగరాజు అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: పట్టిసపు గంగరాజు S/o. భద్రం, డోర్ నెం. 30-3-7, 30వ బ్లాక్, యడ్లబజార్, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

D-2: పితాని సత్యనారాయణ, S/o. గాంధీ, డోర్ నెం. 24-15-12, శంభునిపేట, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 126/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

ఆరేపల్లి రాజేశ్వరరావు అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: ఆరేపల్లి రాజేశ్వరరావు S/o. వెంకటరత్నం, డోర్ నెం. 4-31/10, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: బోళ్ళ సుబ్రహ్మణ్యం, S/o. మాధవరావు, డోర్ నెం. 3-75, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 216/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

వెలగన సత్యనారాయణ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: వెలగన సత్యనారాయణ, S/o. అచ్చియ్య, డోర్ నెం. 4-402, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల అశ్వినికుమార్, S/o. బాస్కరరావు, డోర్ నెం. 4, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 12/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

తొంటా రమణారావు అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: తొంటా రమణారావు, S/o. ఆదియ్య, డోర్ నెం. 4-118, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: తొంటా శ్రీనివాసరావు, S/o. రామారావు, డొర్ నెం. 4-218, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 16/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

కామన వెంకన్న అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: కామన వెంకన్న, S/o. ముసలయ్య, డోర్ నెం. 6-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల హిమబిందు, D/o. ప్రసాద్, డోర్ నెం. 5-114, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 322/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

కొండేటి నాగేశ్వరరావు అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: తొంటా ప్రభాకరరావు, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 4-509, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 136/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

మిద్దె కుమారి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: మిద్దె కుమారి, డోర్ నెం. 7-16, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: పజ్జూరి రమేష్, S/o. మల్లేశ్వరరావు, డోర్ నెం. 19-5-11, 19వ బ్లాక్, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 134/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

కొండేటి నాగేశ్వరరావు అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: కొండేటి నాగేశ్వరరావు, S/o. వెంకటకృష్ణమూర్తి, డోర్ నెం. 2-25, అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల రాము, S/o. మోహనరావు, డొర్ నెం. 4-120, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 294/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

దొమ్మాటి రామకృష్ణ అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: దొమ్మాటి రామకృష్ణ, S/o. గనిరాజు, డోర్ నెం. 2-47, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 4-134, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందునమహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమను పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 14/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

అయినమ్ నాగమణి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: అయినమ్ నాగమణి, W/o. వెంకటరత్నం, డోర్ నెం. 7-16, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 19-5-11, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 34/2024

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

పజ్జూరి వీరమణి అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: పజ్జూరి వీరమణి, W/o. శ్రీనివాసరావు, డోర్ నెం. 25-4-12, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

D-2: పజ్జూరి శ్రీనివాసరావు, S/o. మల్లేశ్వరరావు, డోర్ నెం. 25-4-12, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా..

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628

ప్రకటన

మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం

O.S. No. 302/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

అండ్

పట్టేసపు శ్రీనివాసరావు అండ్ అనదర్ -ప్రతివాది/ప్రతివాదులు

సమన్స్ టు:

D-1: పట్టేసపు శ్రీనివాసరావు, S/o. తాతారావు, డోర్ నెం. 3-118, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల సూర్యవంశీధర్, S/o. చంద్రశేఖర్, డోర్ నెం. 4-109, 4వ బ్లాక్, గగ్గిపర్రు, H/o. అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ పస్ట్ అడిషనల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కమ్ అడిషనల్ జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ పస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారు ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా, **ది. 04-09-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

మోచర్ల సత్యకృష్ణ, అడ్వకేట్
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
తేది: 31-08-2024 ఫోన్: 08814-274628